LAKSHMI GANPATHI - VANGALA KUMAR SWAMY
MEDIA

తాజా సినిమా
తెలుగు సినిమా నేస్తం

ఎడిటర్ & పబ్లిషర్ : వంగాల కుమారస్వామి | 9963444643 | www. tazacinema.in | e-mail:tazacinema22@gmail.com | గురువారం, 26.02.2026

A&M మోషన్ క్యాప్చర్ ఫెసిలిటీని లాంచ్ చేసిన ఎస్.ఎస్ రాజమౌళి

అన్నపూర్ణ స్టూడియోస్‌లో భారతీయ సినీ పరిశ్రమకు కొత్త అధ్యాయం ప్రారంభమైంది. దేశంలో అత్యాధునిక మోషన్ క్యాప్చర్ సదుపాయాన్ని ఆవిష్కరిస్తూ, భారతీయ సినిమాల సృజనాత్మకతకు, సాంకేతికతకు కొత్త దిశను చూపింది. కింగ్ అక్కినేని నాగార్జున అన్నపూర్ణ స్టూడియోస్, విజనరీ ప్రొడ్యూసర్ శోభు యార్లగడ్డ స్థాపించిన మిహిరా విజువల్ ల్యాబ్స్ కలిసి ఏర్పాటు చేసిన ఈ ఫెసిలిటీకి A&M MoCap Lab అని పేరు పెట్టారు. హాలీవుడ్‌లో ప్రముఖ మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ భాగస్వామి అయిన Animatrik Film Design ఈ ల్యాబ్‌కు సాంకేతిక శక్తిని అందించింది. ఫిబ్రవరి 20న ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి చేతుల మీదుగా ఈ ఫెసిలిటీ ప్రారంభమైంది. ఈ సందర్భంగా మహేష్ బాబు, ప్రియాంక చోప్రా జోనాస్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న తన కొత్త చిత్రం "వారణాసి"లో కీలక సన్నివేశాలను ఈ మోషన్ క్యాప్చర్ టెక్నాలజీతో చిత్రీకరించినట్టు ఆయన వెల్లడించారు. భారతీయ కథనాల స్థాయి, విజన్‌ను ఈ టెక్నాలజీ ఎలా మార్చబోతోందో కూడా వివరించారు. ఇప్పటికే అన్నపూర్ణ స్టూడియోస్‌లో భారతదేశపు మొదటి డాల్బీ సినిమా ప్రాసెసింగ్ సదుపాయాన్ని ప్రారంభించిన రాజమౌళి, ఈ మోషన్ క్యాప్చర్ ల్యాబ్ దేశీయ దర్శకులకు కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. "ఇప్పటివరకు ప్రపంచ స్థాయి టెక్నాలజీ కోసం విదేశాలపై ఆధారపడాల్సి వచ్చేది. బాహుబలి, ఈగ వంటి సినిమాల సమయంలో ఈ సదుపాయం భారత్‌లో ఉంటే మరింత మెరుగ్గా తీర్చిదిద్దేవాళ్లమని అనిపిస్తోంది. ఇప్పుడు ఆ లోటు తీరింది," అని చెప్పారు. కింగ్ నాగార్జున అక్కినేని మాట్లాడుతూ,.. భారతీయ సినిమా ప్రయాణంలో ఇది ఒక కీలక ఘట్టం. "ప్రపంచ స్థాయి కథలను చెప్పాలనే కల భారతీయ దర్శకులకు ఎప్పటి నుంచో ఉంది. కానీ అత్యాధునిక సాంకేతిక వసతులు కొరతగా ఉండేవి. ఇప్పుడు హైదరాబాద్‌లోనే ఈ సదుపాయం అందుబాటులోకి రావడం వల్ల ఎపిక్ అడ్వెంచర్ నుంచి సైన్స్ ఫిక్షన్ డ్రామాల వరకు ఎన్నో కథలను సులభంగా తెరకెక్కించవచ్చు," శోభు యార్లగడ్డ మాట్లాడుతూ.. భారతీయ సినిమా ప్రపంచ స్థాయిలో పోటీ పడాలంటే దేశంలోనే ఆధునిక టెక్నాలజీ వ్యవస్థలు అవసరం. "మిహిరా ల్యాబ్స్ లక్ష్యం ఎప్పుడూ ఫిల్మ్ మేకర్లకు అంతర్జాతీయ ప్రమాణాల టూల్స్ అందించడం. అన్నపూర్ణ స్టూడియోస్, Animatrikతో కలిసి ఈ లక్ష్యాన్ని నిజం చేయడం ఆనందంగా ఉంది "A&M మోషన్ క్యాప్చర్ ల్యాబ్‌లో 60 అడుగులు x 40 అడుగులు x 30 అడుగుల క్యాప్చర్ వాల్యూమ్ ఉంటుంది. ఇది హై-ప్రెసిషన్ ఆప్టికల్ ట్రాకింగ్, సబ్-మిల్లీమీటర్ అక్యురసీ, రియల్‌టైమ్ స్ట్రీమింగ్ టెక్నాలజీలను కలిపి, సెట్లో ఊహించిన విజన్‌ను ఫైనల్ ఎగ్జిక్యూషన్‌తో కలిపేలా చేస్తుంది. అలాగే ఈ వ్యవస్థ మాడ్యులర్ డిజైన్‌తో ఉండటం వల్ల అవసరానికి అనుగుణంగా విస్తరించుకోవచ్చు లేదా ఎక్కడైనా విడదీసి మళ్లీ అమర్చుకునే సౌలభ్యం ఉంది. ఈ స్టేట్-ఆఫ్-ది-ఆర్ట్ ఫెసిలిటీ దర్శకులకు ప్రీ-విజువలైజేషన్ టూల్‌గా పనిచేస్తూ, షూటింగ్ ప్రారంభానికి ముందే క్రియేటివ్ విజన్‌ను ఖచ్చితంగా ప్లాన్ చేసుకునే అవకాశం ఇస్తుంది. దర్శకులు, సినిమాటోగ్రాఫర్లు వర్చువల్ ఎన్విరాన్‌మెంట్‌లో కెమెరా బ్లాకింగ్, లెన్స్ ఎంపిక, కెమెరా మూవ్‌మెంట్స్, ఫ్రేమ్‌రేట్స్ వంటి అంశాలను ముందుగానే పరీక్షించవచ్చు. దీనివల్ల టెక్నికల్, లాజిస్టికల్ అవసరాలను ముందే అంచనా వేసి, లైవ్ షూట్‌లో సమయం, ఖర్చును తగ్గించుకోవచ్చు," అని సీవీ రావు తెలిపారు.

మార్చి 5న 'వృషకర్మ' ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్

తండేల్ బ్లాక్ బస్టర్ విజయంతో అద్భుతంగా సాగుతున్న యువ సామ్రాట్ నాగ చైతన్య, తన తొలి బ్లాక్‌బస్టర్ 'విరూపాక్ష'తో ఆకట్టుకున్న ఫిల్మ్ మేకర్ కార్తీక్ దండుతో కలిసి ప్రతిష్టాత్మక మిథికల్ థ్రిల్లర్ 'వృషకర్మ' చేస్తున్నారు. భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని SVCC, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి, బాపినీడు ఈ ప్రాజెక్ట్‌ను సమర్పిస్తున్నారు. బిహైండ్ ది సీన్ వీడియోలు, ఫస్ట్ లుక్ తో ఈ సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. మేకర్స్ సినిమా ఫస్ట్ గ్లింప్స్ గురించి అప్‌డేట్ ఇచ్చారు. గ్లింప్స్ వృషకర్మ ఆధ్యాత్మిక ప్రపంచంలోకి మొదటి స్నీక్ పీక్ ఇవ్వడానికి మార్చి 5న విడుదల కానుంది. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో నాగ చైతన్య ఒక చీకటి గుహలో నిలబడి, పైనుండి దూసుకు వస్తున్న పదునైన కాంతి కిరణాలతో తడిసి ముద్దవుతున్నట్లు కనిపిస్తోంది. అతని కండలు తిరిగిన శరీరం, ఇంటెన్స్ లుక్ అద్భుతంగా వుంది. నడుముకు కట్టుకున్న క్లైంబింగ్ గేర్, చేతిలో ఉన్న తవ్వే ఆయుధం అతని పాత్ర ఎంత ప్రమాదకర పరిస్థితుల్లోకి వెళ్లిందో సూచిస్తున్నాయి. చుట్టూ ఉన్న రాళ్లు, తాళ్లు, అసమానమైన భూభాగం ఈ కథలో అడ్వెంచర్, థ్రిల్ స్థాయిని మరింత పెంచుతున్నాయి. ఈ పాత్ర కోసం నాగ చైతన్య మ్యాసీవ్ ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అయ్యారు. రా, రగ్గడ్ లుక్ కోసం ప్రత్యేకంగా శిక్షణ తీసుకుని, అనేక థ్రిల్లింగ్ స్టంట్స్‌ను స్వయంగా చేస్తున్నారు. దర్శకుడు కార్తిక్ దండు తన బ్లాక్‌బస్టర్ డెబ్యూ తర్వాత వస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై ఉన్న అంచనాలను దృష్టిలో పెట్టుకుని, "వృషకర్మ"ను మరింత ఇమర్సివ్‌గా తీర్చిదిద్దడంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.

చార్మింగ్ స్టార్ శర్వా 'భోగి' షాకింగ్ మాస్సీ రగ్డ్ ఫస్ట్ లుక్



చార్మింగ్ స్టార్ శర్వా తొలిసారిగా యాక్షన్ మావెరిక్ సంపత్ నందితో కలిసి భారీ పాన్‌ఇండియా పీరియడ్ యాక్షన్ డ్రామా భోగి సినిమా చేస్తున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్ పై కెకె రాధామోహన్ ఎపిక్ స్కేల్‌లో నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని లక్ష్మీ రాధా మోహన్ సమర్పిస్తున్నారు. ఈ చిత్రం శర్వా కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన వెంచర్‌లలో ఒకటిగా రూపొందుతోంది. ఈరోజు మేకర్స్ ఇంటెన్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఫస్ట్ లుక్‌లో శర్వా ఇప్పటివరకు కనిపించని రగ్గడ్, ఫెరోషస్ మాస్ అవతార్‌లో కనిపిస్తున్నారు. రగ్గడ్ గడ్డం, మీసం, కర్లింగ్ జుట్టుతో రా & రఫ్ లుక్‌లో కనిపించడం అదిరిపోయింది. భారీ మాచెట్‌లాంటి ఆయుధం వెనుక కూర్చుని ఉన్న శర్వా లుక్, సినిమాలోని హింసాత్మక ప్రపంచాన్ని సూచిస్తుంది. ఎంబర్స్, స్పార్క్స్‌తో నిండిన డార్క్ బ్యాక్‌డ్రాప్ సినిమాకి "A Blood Fest" ట్యాగ్‌లైన్ పర్ఫెక్ట్ యాప్ట్. ఈ సినిమాకోసం శర్వా పూర్తిగా ట్రాన్స్‌ఫార్మేషన్ అయ్యారు. ఇది ఆయనలోని కొత్త కోణాన్ని చూపించే కంప్లీట్ రీ ఇన్వెన్షన్. ప్రతి ఫ్రేమ్‌లోనూ శర్వా 'బీస్ట్ మోడ్'లోకి అడుగుపెడుతున్నారని స్పష్టమవుతోంది. డైరెక్టర్ సంపత్ నంది ఈ చిత్రాన్ని 1960ల కాలంలో ఉత్తర తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం నేపథ్యంలో తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో భారీ సెట్‌పై ముఖ్యమైన యాక్షన్ సీక్వెన్స్‌లు చిత్రీకరిస్తున్నారు. ప్రముఖ స్టంట్ మాస్టర్ దిలీప్ సుబ్బరాయన్ ఈ భారీ యాక్షన్ ఎపిసోడ్‌లను డిజైన్ చేశారు.

'మృత్యుంజయ్' ఫస్ట్ సింగిల్ 'ఈ జిందగీ' రిలీజ్

ది కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు హీరోగా హుస్సేన్ షా కిరణ్ తెరకెక్కించిన చిత్రం 'మృత్యుంజయ్'. ఈ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌ను లైట్‌బాక్స్ మీడియా, పిక్చర్ పర్ఫెక్ట్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లపై సందీప్ గుణ్ణం, వినయ్ చిలకపాటి సంయుక్తంగా నిర్మించారు. 'సామజవరగమన'తో బ్లాక్‌బస్టర్ హిట్ పెయిర్‌గా నిలిచిన శ్రీ విష్ణు, రెబా మోనికా జాన్ ఈ చిత్రంలో హీరో, హీరోయిన్లుగా నటించారు. ఇక ఈ చిత్రాన్ని మార్చి 6న భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో ఇది వరకు రిలీజ్ చేసిన టీజర్ అందరినీలోనూ ఆసక్తిని పెంచేసిన సంగతి తెలిసిందే. ఇక తాజాగా మేకర్స్ ఈ చిత్రానికి సంబంధించిన మ్యూజికల్ ప్రమోషన్స్‌ను ప్రారంభించారు. ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని చేతుల మీదుగా ఫస్ట్ సింగిల్ 'ఈ జిందగీ'ని సోషల్ మీడియా వేదికగా విడుదల చేయించారు. ఈ పాటను ఆన్‌లైన్‌లో రిలీజ్ చేసిన రామ్.. టీంకి బెస్ట్ విషెస్‌ను అందించారు. భగవద్గీత శ్లోకంతో ప్రారంభమైన ఈ పాట అందరినీ ఆకట్టుకునేలా ఉంది. కాళ భైరవ అందించిన బాణీ, అభినవ కవి ర్యాప్ వెర్షన్ అద్భుతంగా ఉంది. ఇక అభినవ కవి, కృష్ణకాంత్ రాసిన సాహిత్యం అయితే జీవితం, అందులో ఎదురయ్యే సవాళ్ల గురించి ఎంతో గొప్పగా చాటి చెబుతోంది. శ్రీ విష్ణు తన గ్యాంగ్‌తో కలిసి చేసే పనులు, వాళ్లకి ఎదురైన సవాళ్లు, వారి స్నేహ బంధం ఇలా అన్నీ రకాల ఎమోషన్స్‌ను చూపించేలా ఈ పాట సాగింది. ఇక ఆదిత్య అయ్యంగార్ గాత్రం ఈ పాటకు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది.

చదలవాడ శ్రీనివాసరావు తో ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఆత్మీయ సమావేశం

ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నిక అయిన పాలకమండలి మరియు ఈసీ మెంబెర్స్ ప్రముఖ నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు ను కలిశారు. ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ పునర్ వైభవానికి దారులు పరిచిన చదలవాడ శ్రీనివాసరావు గారిని కలిసి ఆత్మీయతా కృతజ్ఞతలు తెలియ చేశారు. ఈ ఆత్మీయ సమావేశంలో ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ప్రభు మాట్లాడుతూ" కొంతకాలంగా సబ్దంగా ఉన్న అసోసియేషన్ కు శ్రీనివాసరావు గారి ప్రకటన తిరిగి జీవం పోసింది. కొందరి జేబులో కోటిరూపాయల ఉన్నా మనసులో దరిద్రం వుంటుంది. శ్రీనివాసరావు గారి జేబులో కోట్లు ఉన్నాయి మనసులో లక్ష్మిదేవి ఉంది. పదిమంది కి ఉపయోగపడే ఔదార్యం ఉంది. కుబేరుడు ఇంతమంది కుచేలుల్లను అనుగ్రహించారు. ఫిల్మ్ జర్నలిస్టులు గా దశాబ్దాల అనుబంధం ఉంది. తెలుగు ఫిల్మ్ జర్నలిస్ట్ లలో ఓ ఆరోగ్యకర వాతావరణం నెలకొని ఉంది.మనం గాసిప్స్ ను ప్రోత్సహించం. కాంట్రవర్సీ లు ప్రచురించం .పరిశ్రమ లో జరిగే అవకతవకలును చెత్త సినిమాలను ఉపేక్షించం. చదలవాడ తిరుపతిరావు గారి కుటుంబం ఫిల్మ్ క్రిటిక్స్ ను కుటుంబ సభ్యులు లా చూస్తారు. మన పట్ల వారు చూపిస్తున్న ఆప్యాయత,ఆదరణ పలకరింపులో మాటలకు అందని తియ్యదనం ఉంది..చదలవాడ శ్రీనివాసరావు గారివలనే మనం అందరం సంఘటితం కాగలిగాం. మన అందరి కళ్ళలో వెలుగుకు కారణం అయ్యారు. వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు అన్నారు. అధ్యక్షుడు బత్తుల జెవి ప్రసాద్ రావు మాట్లాడుతూ ప్రతిరోజు శ్రీనివాసరావు గార్కి పాదాభవందనం చెయ్యటం నాదినచర్యలో భాగం.నేను సినిమా పరిశ్రమకు ,పాత్రికేయ వృత్తికి కొంతకాలం దూరంగా ఉన్నాను. శ్రీనివాసరావు గారిని కలిస్తే హైదరాబాద్ వచ్చేయి.ఇక్కడ ఉండిపో అన్నారు.నాకు కావాలంటే ఆయన సకల సదుపాయాలు కల్పిస్తారు.కానీ నాకు ప్రకృతిలో జీవించటం ఇష్టం అందుకే ఒక చిన్న కుటీరం కట్టించి ఇచ్చారు. వారు మన సినీ పాత్రికేయులు తన కన్నకొడుకులు లా చూస్తారు. ఎవరు వచ్చినా ఇదంతా ప్రసాద్ దే అని చెపుతారు . వారి అభిమానానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమానికి కారణం అయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ మిత్రులు,పుత్రులు సినీ పాత్రికేయులు.నాకు బంధువులు ఆత్మ బంధువులు సినిమా పాత్రికేయులు.నాకు సినిమాలు అంటే గొప్ప అభిమానం . సినిమా పాత్రికేయులు శిల్పి వంటివారు. రాతిని శిల్పంలా చెక్కుతారు. ఆ శిల్పాన్ని చూసి అందరూ మొక్కుతారు. అలానే సాధారణ వ్యక్తిలుగా సినిమా పరిశ్రమకు వచ్చే హీరోలను, దర్శకులను,నిర్మాతలను ప్రజల గుండెలలో స్థిరమైన స్థానం కల్పించేవి మీ రాతలే! అందువల్లే మీరు అంటే నాకు ప్రత్యేక అభిమానం. ఒక సైంటిస్ట్ , ఒక డాక్టర్ వృత్తిలో ఉన్నవారు సమాజానికి ఎలా ఉపయోగపడతారో అలానే సినిమా పాత్రికేయులు వలన కూడా సమాజానికి ఎంతో ఉపయోగం .సినిమా మీద ప్రేమతో 80 వ దశకంలో మేము తీసిన మొదటి సినిమా లైలా ఆ సినిమా నిర్మాణం కోసం తెనాలి నుండి చెన్నై వెళ్లినప్పుడు నన్ను మొదట రిసీవ్ చేసుకుంది కొండపనేని ఉమామహేశ్వరరావు, మిక్కిలినేని జగదీష్ బాబు ఆ రోజు నుండి వాళ్ళే నాకు ఆత్మీయులు బంధువులు. ఆ రోజుల్లో ఓ టాప్ హీరో సినిమా ఆడియో రైట్స్ లియో ఆనంద్ లక్ష రూపాయలు కు కొనుగోలు చేశారు . నా సినిమా లైలా కు ఆత్రేయగారు నారాయణ రెడ్డి గారు పాటలు రాశారు. . 4500 కుటుంబాలలో వెలుగు నింపటం కోసం మాట ప్రకారం బ్యాంక్ వారికి డబ్బులు కట్టాను. ఇలా మంచిచేసే అవకాశం దేవుడు ఇచ్చాడు. ఆ రోజు చిత్రపురి కాలనీ ఎకరం 20 కోట్లు ఈ రోజు 200 కోట్లు నాకు చాలా ఆనందంగా ఉంది. నా కుటుంబ సభ్యులు ఎవరు నేను చేసే మంచిపనులు ను చూసి ఆనందిస్తారు.కొన్ని మంచి కార్యాలను డబ్బులతో కోలవలేం అలానే అనుబంధం కూడా డబ్బులకు అతీతమైనది. మీ అందరూ నా స్వంత బిడ్డల లాంటివాళ్ళు మీకు చేస్తాను అన్నదానికంటే ఎక్కువ చేస్తాను అన్నారు.

విష్ణు విన్యాసం హ్యాపీగా ఫ్యామిలీతో కలిసి నవ్వుకోడానికి థియేటర్స్ కి రండి: శ్రీ విష్ణు

కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు హిలేరియస్ జాయ్‌రైడ్ 'విష్ణు విన్యాసం'తో అలరించబోతున్నారు. యదునాథ్ మారుతీ రావు దర్శకత్వంలో, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ నాయుడు జి నిర్మించిన ఈ చిత్రంలో శ్రీ విష్ణు సరసన నయన్ సారిక హీరోయిన్ గా నటిస్తోంది. ఇపటికే ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఫిబ్రవరి 27న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ లో కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం, విష్ణు విన్యాసం సినిమా మొదలవడానికి మొదటి కారణం చారి గారు. ఆయన ద్వారానే మారుతి పరిచయమయ్యారు. కథ చెప్పినప్పుడు నాకు చాలా నచ్చింది. అలాగే మన నిర్మాతలు సుబ్రమణ్యం గారు సుమంత్ గారు సినిమాని అద్భుతంగా ప్రొడ్యూస్ చేశారు. వారితో కలిసి పని చేయడం చాలా హ్యాపీగా ఉంది. మాకు చాలా ఫ్రీడం ఇచ్చారు. వారి బ్యానర్ నుంచి వస్తున్న ఈ సినిమా కోసం చాలా ప్రౌడ్ గా చెప్పుకుంటారు. చాలా రోజులు గుర్తుంటుంది. మా టెక్నీషియన్స్ డీవోపీ సాయి శ్రీరామ్ ఎడిటర్ కార్తీ, మ్యూజిక్ రధన్ అందరికీ థాంక్యు. ఈ సినిమాలో పనిచేస్తున్న ప్రతి నటీనటులకు థాంక్యూ సో మచ్. నయన్ సారిక చాలా అద్భుతంగా పెర్ఫార్మ్ చేసింది. చాలా స్ట్రాంగ్ క్యారెక్టర్. తను ముందు ముందు మరింత మంచి స్థాయికి వెళ్తుందని నమ్ముతున్నాను. దర్శకుడు మారుతి చాలా కూల్ గా ఉంటాడు. చాలా మంచి మనిషి. సినిమా తప్పితే మరో ప్రపంచం తెలీదు. విష్ణు విన్యాసం ఫస్టాఫ్ అంతా యూత్ కి బాగా కనెక్ట్ అవుతుంది. సెకండ్ హాఫ్ కి సినిమా ఫ్యామిలీ డ్రామాగా మారుతుంది. సినిమా పూర్తి అయ్యేసరికి ఒక మంచి సినిమా చూసిన అనుభూతి కలుగుతుంది. ఇది ష్యూర్ షాట్ సూపర్ హిట్ సినిమా. హ్యాపీగా ఫ్యామిలీతో కలిసి నవ్వుకోడానికి రండి. 100% నవ్వుకుంటారు. ఆ బాధ్యత నాది. 27న థియేటర్స్ లో కలుద్దాం.

సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' చూసి అందరూ ఎంజాయ్ చేస్తారు: హీరో శివాజీ

ప్రముఖ నటుడు శివాజీ నిర్మాతగా, హీరోగా శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందుతున్న క్రైమ్ కామెడీ ఫ్యామిలీ థ్రిల్లర్ చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'. ఇంతకు ముందు శివాజీ గారితో పలు హిట్ చిత్రాల్లో నటించి హిట్ జోడిగా ఖ్యాతి పొందిన శివాజీ, లయలు ఈ సినిమాలో మరోసారి జోడిగా కనిపిస్తున్నారు. శివాజీ, ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ ఈటీవీ విన్‌లు కలిసి నిర్మించిన ఈ చిత్రానికి సుధీర్ శ్రీరామ్ దర్శకుడు. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటిలు తమ సంస్థల ద్వారా మార్చి 6న థియేటర్స్‌లో విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా హీరో, నిర్మాత శివాజీ మాట్లాడుతూ '' సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' మార్చి 6న ప్రపంచవ్యాప్తంగా థియేటర్‌లో రిలీజ్ కానుంది. లక్కీ కాంబినేషన్ ఈటీవీ విన్, బన్నీవాస్, వంశీ నందిపాటి ఆధ్వర్యంలో ఈ సినిమా విడుదల కావడం ఆనందంగా ఉంది. ఈ సినిమాను మొదటగా థియేటర్ కోసమే ప్రారంభించాం. . ఈసినిమాను అనుకున్నది అనుకున్నట్టుగా తీశాం. ఈటీవీ వాళ్లకు ఏది చెప్పమో అదే తీశాం. సినిమాకు ఉండే థియేటర్ ఎక్స్‌పీరియన్స్‌లో మాజా వేరు. థియేటర్‌లో చూస్తేనే కిక్కు. ఇంత మంచి కంటెంట్ ఈటీవీ వర్జినల్‌లో ఫ్రెష్ కంటెంట్ వాళ్ల ఓటీటీకి కావాలనుకున్నారు. కానీ ఈ సినిమాను థియేటర్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలనుకున్నాం. అందుకే థియేటర్‌లో విడుదల చేస్తున్నాం. బన్నీవాస్ సినిమా చూసి మెచ్చుకున్నారు. వంశీ గారికి కూడా నచ్చింది. సినిమా చూసిన వాళ్లంతా హిలేరియస్‌గా నవ్వుకున్నారు. ఫైనల్‌గా ఇది థియేటర్‌లోకి రావాలని డిసైడ్ చేశాం. ఈ సినిమానే తనకు కావాలిసింది చేసుకుంది. థియేటర్‌కు వస్తుంది. ఓ మంచి సినిమా, అందరికి నచ్చే సినిమా తీశానని ధైర్యంగా చెప్పగలను. అందరూ ప్రేమించి చేసిన సినిమా ఇది. ఇది అందరి ప్రేమను పొందుతుందనే నమ్మకం ఉంది. ఈ సినిమా థియేటర్‌లో రావడానికి కారణమైన దర్శకుడు అనిల్ రావిపూడికి నా కృతజ్ఞతలు ' అన్నారు.